




# మనం

## కడప | అన్నమయ్య



## నేడు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులు విడుదల




రైల్వేకోడూరు, జూన్ 19, మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో నేడు మధ్యాహ్నం మూడు గంటలకు నుండి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ 2026 సంవత్సరానికి సంబంధించి తొలి విడత నిధులు విడుదల కార్యక్రమం నిర్వహిస్తున్నామని రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యవసాయ శాఖ కార్యాలయ వర్గాలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 24, 305 మంది రైతులకు రూ.16.26 కోట్ల ఆర్థిక సాయం అందించబడునుందని ఇందులో కేంద్ర ప్రభుత్వం తరఫున 2000 రూపాయలు మరియు రాష్ట్ర ప్రభుత్వం తరఫున 5000 రూపాయలు చొప్పున రైతుల ఖాతాలో జమ చేయబడుతుందని తెలియజేస్తూ,రైతు సంక్షేమానికి సంబంధించిన ఈ కార్యక్రమంకు రైతులు ఇతర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారులు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.









# ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి



రాజంపేట.జూన్. 19 (మనం న్యూస్ )
సర్ కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించి,అర్హత కలిగిన ఓటర్లను గుర్తించి దొంగ ఓట్లను ఏరి వేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక జిఎంసి కళ్యాణ మండపంలో సర్ కార్యక్రమం పై బిజెపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో
రాష్ట్ర అధికార ప్రతినిధి వంగళ శశిభూషణ్ రెడ్డి, రాయలసీమ సర్ జోనల్ ఇంచార్జి జల్లి మధుసూదన్ గారు, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి గారు, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు పోతుగుంట నాగేశ్వరరావు , జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్ , పవన్ కుమార్ ,మాజీ రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ , సర్ జట్టు సభ్యులు చమర్తి మహేష్ రాజు, చొప్పా వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ రాఘవేంద్ర రాజు,కోడూరు ఆదినారాయణ, సింగిరి సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు వి వి రమణ, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, భాను ప్రకాష్ రాజు, రమణ గౌడ్, అనంతరాజు సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్, సురేష్ రాజు, ధీరజ్, వెంకట రామరాజు, భీమిశెట్టి వెంకటేశ్వర రావు,లక్ష్మి నారాయణకొండూరు వెంకట్రాంరాజు,చౌదరి గారు, ప్రతి మండలం నుంచి వచ్చిన బియల్ఓలు, వివిధ క్షేత్ర కార్యకర్తలు పాల్గొనటం జరిగినది





# ప్రజాదర్బార్‌లో వినతలు స్వీకరించిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట మనం న్యూస్ జూన్ 19:
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై నేరుగా శ్రీ చమర్తి జగన్ మోహన్‌రాజు వినుతులను స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు, వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ/అభివృద్ధి,సంక్షేమాలను రెండు కళ్ళుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని చమర్తి తెలియజేశారు. అంతకుముందు భూ సమస్యలు/ వీటితో పాటు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు/సామాజిక పెన్షన్లు/ఇండ్ల స్థలాలు/ తాగునీటి ఇబ్బందులు తదితర అంశాలపై వినతులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు / మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు / మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఈడిమడకల కుమార్ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి/ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు / మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు / సినియర్ నాయకులు దాసరి కళాధర్,యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ/మలిశెట్టి సుబ్బారాయుడు/సాతపల్లె జడ శివకుమార్, చినేపల్లి హరీష్ కుమార్ పలువురు పార్టీ ముఖ్య నాయకులు / తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగ జాతర వేడుకలు నిర్వహించుకోవాలి : ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి

పెనగలూరు(జూన్ 19),మనం న్యూస్:గ్రామాలలో జాతరలు గాని, బ్రహ్మోత్సవ వేడుకలు గాని ప్రశాంతం గ నిర్వహించు కోవాలని ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం నడిమి సిద్దవరం గ్రామంలోని యువత, పెద్ద మనుషులతో సమావేశం నిర్వహించారు. ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతం గ ఈ వేడుకలు నిర్వహించు కోవాలని సూచించారు. గురువారం రాత్రి పెనగలూరు వేణుగోపాల స్వామి ఆలయం వద్ద గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. పోలీస్ యాక్ట్ 30 అమలు లో ఉన్నట్లు చెప్పారు. ఈవెంట్స్ లో డ్యాన్స్ వేయడం చేయకూడదని, డిజే లు పెట్టకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పిసి హరి పాల్గొన్నారు.






## నేడు నారా భువనేశ్వరి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

### రక్తదాన శిబిరానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్న టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి

రైల్వే కోడూరు, జూన్ 19, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రాఘవ రాజాపురం టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి,ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ శ్రీమతి నారా భువనేశ్వరి జన్మదినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నేడు అనగా శనివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని కావున రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్ డి ఏ ఓటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి శ్రీమతి నారా భువనేశ్వరి కు రైల్వే కోడూరు నియోజకవర్గంలో నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచాలని ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఒంటిమిట్ట జూన్ 18(మనం న్యూస్)
ఒంటిమిట్ట చెరువుకట్టపై వెలసిన శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారి సుబ్బరాజు అమ్మవారిని పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం అభిషేకాలు నిర్వహించారు భక్తులు విశేషంగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.మద్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు.భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# తహసీల్దారును సత్కరించిన జనసేన నాయకులు



సిద్ధవటం, జూన్ 19(మనం న్యూస్) తహసీల్దార్ విజయ్ కుమార్‌ను జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి సన్మానించి తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం జనసేన నాయకులు దేరంగుల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో జరుగుతున్న ఓటర్ల జాబితా వెరిఫికేషన్ (సర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన కుటుంబాలు, వివాహం అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువతులు, డబుల్ ఎంట్రీలు వంటి అంశాలను బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన ద్వారా గుర్తించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన నూతన ఓటర్లను చేర్చడంతో పాటు, ఏ బూత్ పరిధిలో నివాసం ఉంటున్నారో అదే ప్రాంతంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ ఓట్లకు తావులేకుండా ఓటర్ల జాబితా శుద్ధి జరిగేలా బీఎల్ఓలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై తహసీల్దార్ విజయ్ కుమార్ స్పందిస్తూ సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని ఇప్పటికే బీఎల్ఓలకు ఆదేశాలు ఇచ్చామని, మరోసారి స్పష్టమైన సూచనలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర జనసేన పార్టీ చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ), జనసేన సీనియర్ నేత అతికారి చిన్న వెంకటయ్య, టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, ప్రముఖ జ్యోతిష్య పండితులు అనుమల చంద్రశేఖర్ స్వామి, నరేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు విద్యుత్ సరఫరా - లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించండి

## శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్




మైదుకూరు, జూన్ 19, మనం న్యూస్:
తిరుపతి ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సిఎండి లోతేటి శివశంకర్ గారితో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు విద్యుత్ సమస్యలను సీఎండీ గారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ముఖ్యంగా విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు, లైన్ల బలోపేతం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరాలను వివరించినట్లు తెలియజేశారు. ఈ అంశాలపై లోతేటి శివశంకర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించడమే కాకుండా సానుకూల స్పందనకు మైదుకూరు నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి సహకరించిన సిఎండి గారికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు తెలిపారు.


# ఏఐటీయూసీ నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయండి




ఓబులవారిపల్లి, జూన్ 19, మనం న్యూస్ : జూన్ 28వ తేదీన 13వ ఏఐటీయూసీ రైల్వే కోడూరు నియోజకవర్గ మహాసభ రైల్వే కోడూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి తెలియజేశారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలుగా ఉన్నటువంటి ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్, త్రివేణి మంగంపేట ప్రైవేట్ మైనింగ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభల విజయవంతం కొరకు కరపత్రం విడుదల చేయడం జరిగినది. ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31 న మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించింది. స్వాతంత్రంకు పూర్వమే ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు చట్టాలను హక్కులను ఏఐటియూసి పోరాడి సాధించింది. స్వాతంత్ర సంగ్రామంలో సంపూర్ణ స్వాతంత్రంపై నినదించి కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి స్వాతంత్ర సాధనయే ధ్యేయంగా పోరాటాలు చేసిన దేశభక్తి గల కార్మిక సంఘం ఏఐటియుసి. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేస్తున్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా,సమ్మె చేసే హక్కు లేకుండా, 8 గంటల పని విధానం రద్దు అయ్యే విధంగా, ఎలాంటి కార్మిక చట్టాలను కార్మికులకు లేకుండా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. వీటి అన్నిటి పైన ఏఐటియుసి పోరాటం చేస్తున్నది. రైల్వే కోడూరు నియోజకవర్గ మహాసభలో ఏపీఎండిసి అభివృద్ధి కొరకు ఇళ్లు భూములు ఇచ్చిన నిర్వాసిత కుటుంబంలో ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని చనిపోయిన ఔట్సోర్సింగ్ కార్మిక కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని, కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వాలని త్రివేణి సంస్థలో పనిచేయు కార్మికులందరికీ ఈఎస్ఐ వర్తింపజేయాలని తీర్మానం ప్రవేశపెడుతున్నది. మహాసభ నిర్వహణ ద్వారా కార్మిక హక్కుల రక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు కార్మిక వర్గాన్ని ఏఐటీయూసీ తర్ఫీదు చేస్తుందని, 13వ ఏఐటీయూసీ మహాసభ ముఖ్య ఉద్దేశం కార్మిక రంగంలోని సమస్యలను ఎత్తిచూపడానికి మరియు కార్మిక హక్కులను రక్షించడానికి ఉద్దేశించబడినది అని అన్నారు. త్రివేణి కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొర్లకుంట వెంకటరమణ మాట్లాడుతూ ఏఐటియూసి అనుబంధ సంఘాలు మరియు ఆ సంఘం లోని సభ్యులు బాధ్యతగా మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఇందులో దినేష్, హరి, మణికంఠ,భాను ప్రకాష్, సురేశ్ బాబు, నరసింహచారి, రసూల్, సుబ్రహ్మణ్యం, మధు,, నరసయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అధికారుల విచారణ

## వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం: పంచాయతీరాజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి



ఓబులవారిపల్లి, జూన్ 19, మనం న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీ లో గత వైసిపి ప్రభుత్వం హయాం లో పంచాయతీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల వస్తున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గల్లా శ్రీను మంగంపేట గ్రామపంచాయతీ లో అవకతవకలు జరిగాయని గత కొన్ని నెలల కిందట సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి పాఠకులకు విధితమే. వివరాల్లోకెళితే ఏప్రిల్ నెలలో అధికారులు ప్రాథమిక విచారణ చేపట్టి, పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలన కోసం తిరుపతి జిల్లా పంచాయతీ రాజ్ శాఖకు తరలించారు. అనంతరం అందిన వినతులు, ఫిర్యాదులపై స్పందించిన జిల్లా యంత్రాంగం మరింత లోతైన విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా మంగంపేట పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర అధికారులతో సమావేశమై గత ప్రభుత్వంలో పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. విచారణ అనంతరం పంచాయతీరాజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న అంశాలపై సమగ్ర పరిశీలన నిర్వహించి వారం రోజుల్లో నివేదిక సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల కార్య క్రమంలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ విజయ్ కుమారి, డీఈ వెలుగొండయ్య, డీఈఈ బీఎస్ఆర్ ప్రసాద్, జిల్లా డీఎల్పీవో సురేష్ నాయుడు, ఏఈఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మంగంపేట పంచాయతీ సిబ్బంది. మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ మరియు ఫిర్యాదుదారుడు పాల్గొన్నారు.



# లోక కళ్యాణం కొరకు మాతాజీ పాదయాత్ర

## పాదయాత్రలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ పుల్లంపేట

పుల్లంపేట జూన్ 19 (మనం న్యూస్) తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కేంద్రీయ అధికారి శ్రీ సుమన్ జి మాతాజీ గారు 2024 సంవత్సరం మొదలుకొని 22 నెలలుగాలోక కళ్యాణార్థం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి రామేశ్వరం వరకు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటూ పాదయాత్ర చేస్తూ నేడు మన పుల్లంపేట మండలం లోకి ప్రవేశించడం జరిగింది కేవలం ఒంటరిగానే మన పుల్లంపేట వరకు సుమారుగా 6900 కిలో మీటర్లు పాదయాత్ర పూర్తి చేశారు ఇక్కడి విచ్చేసిన శ్రీ సుమన్ జి మాతాజీ గారికి మద్దతుగా స్థానిక రాజంపేట, పుల్లంపేట ===,ఎ==, బజరంగ్ దళ్, బీజేపీ కార్యకర్తలు బోయనపల్లి శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్య విగ్రహం వద్ద నుండి పుల్లంపేట వరకు వారితో పుల్లంపేట విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ వారు మాతాజీ కి పాదయాత్రకు మద్దతుగా పుల్లంపేట విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పుత్తనవారిపల్లి గ్రామానికి చేరుకొనికండువా కప్పి స్వాగతించారు. అనంతరం జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు నిర్వహించారు.

# నేడు కోనరాజుపల్లెలో శ్రీ సీతారాముల కళ్యాణం



ఒంటిమిట్ట జూన్ 19(మనం న్యూస్) : కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కోనరాజుపల్లె అరుంధతివాడ గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం జూన్ నెలలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించే వార్షిక ఉత్సవాలు ఈసారి కూడా వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అనంతరం ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 8 గంటలకు కోలాటం, భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకోనున్నాయి. ఈ ఉత్సవాలు ఆదివారం (21వ తేదీ) కూడా కొనసాగనున్నాయి. ఆ రోజు ఉదయం ప్రత్యేక పూజలు, ఆకు పూజ, తీర్థప్రసాదాల వినియోగం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటకు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు శ్రీ సీతారామ స్వామివారి గ్రామోత్సవం పురవీధులలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొననున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆధ్యాత్మిక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మంచినీటి సరఫరాలో అంతరాయం



చిట్వేలి జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక బ్రాహ్మణ వీధి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందర పైప్‌లైన్ మరోసారి లీకేజీ బయటపడ నందున మరమ్మతులు చేయూ రీత్యా శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం 10.గంటల వరకు మాత్రమే త్రాగునీరు వస్తాయని పంచాయతీ కార్యదర్శి రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు అవసరమైనంత నీటిని నింపుకొని గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించవలసిందిగా ప్రజలను ఆయన కోరారు. అనంతరం ఆదివారం ఉదయం 5.గంటలకు తిరిగి మరల యధావిధిగా త్రాగునీరు వదలడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రమణయ్య పేర్కొన్నారు. జరిగిన సమస్యకు చింతిస్తున్నామని విషయం గమనించి ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కార్యదర్శి రమణయ్య విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణి

పెనగలూరు(జూన్ 19),మనంన్యూస్:చిట్వేల్ ప్రాజెక్టు ఐసిడిఎస్ పరిధిలోని పెనగలూరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు సీడీపీఓ ఇ. నిర్మలా జ్యోతి ఇండక్షన్ స్టవ్‌లు, వంట వండుకునేందుకు స్టీల్ పాత్రలు,కడాయి, ప్రెజర్ కుక్కర్‌లు పంపిణి చేసారు. శుక్రవారం చిట్వేల్ సీడీపీఓ కార్యాలయంలో స్టవ్‌లు, వంట పత్రాలు ఎలా వాడాలో అంగన్వాడీ ఆయాలకు డెమో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్లు విజయ కుమారి, వసుంధరమ్మ, సురేఖ రాణి టైపిస్ట్ జయ హరీష్ బీపీసీ ధనలక్ష్మి పాల్గొన్నారు.





## చిట్వేలి మండలంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కొరత

### పూర్తిస్థాయిలో పర్యవేక్షించనీ టీఏలు..

### ఉపాధి హామీ పథకం తీరుపై విమర్శలు

చిట్వేలి జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలో పేదవాడి ఆకలి తీర్చే అన్నపూర్ణ లాంటి పథకానికి క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షించవలసిన వారు కొరతగా ఉండడంతో ప్రత్యక్షంగా పర్యవేక్షణ భారం టిఏల మీద ఉండడంతో వారి పర్యవేక్షణ సక్రమంగా లేక పథకం తీవ్రస్థాయిలో అవినీతి పద్ధతిలో వెళుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. చిట్వేలీ మండలంలో ఆరు పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు కొరత ఉంది ఈ సందర్భంగా సి.కందులవారిపల్లి, నక్కలపల్లి ,కె.ఎస్ అగ్రహారం, పోలోపల్లి, సీఎం.రాచపల్లి, తిమ్మాయిపాలెం, పంచాయతీలలో ఉంది. ముఖ్యంగా టీఏలు సీనియర్ మెట్లపై ఆధారపడి ఈ పథకాన్ని కొనసాగించడంతో ఎక్కువ భాగం పంచాయతీలో అవినీతి తారస్థాయిలో ఉన్నట్లు అలాగే ప్రతి కూలి దగ్గర కొన్ని పంచాయితీలో వారానికి 100 నుంచి 200 వరకు డబ్బులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పర్యవేక్షించవలసిన అధికారులే నిమ్మకు నీరుతున్నట్లు ఉంటే పథకం సరైన పద్ధతిలో నడవకపోవడంతో కూలీలు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు. ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ చాలామంది పనికి పోనీ వారి పేర్లు కూడా ఫోటోలు తీస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్లు పలువురు ఉపాధి కూలీల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఏమో తెలియదు కానీ వేసవికాలంలో కూలీలకు రావలసిన అలవెన్స్ పూర్తిగా రావడంలేదని కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించుటలో అధికారులు విఫలమయ్యారని ఇది ఎంతవరకు సమంజసం అని అన్ని రకాల సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత అధికారుల పైన ఉంటుందని కేవలం వారి టార్గెట్ల కోసం మాత్రమే వారు ప్రయత్నిస్తున్నారని ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొరతగా ఉన్న పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసే విధంగా మండల స్థాయి అధికారులు కృషి చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించవలసిన వారు అందుబాటులో లేకపోతే పథకం ఎలా సక్రమంగా జరుగుతుందని ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.

## ప్రపంచానికి భారతదేశం అందించిన దివ్య ఔషధం యోగ



చిట్వేలి జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేకమైన చర్యలు చేపడుతూ అనేక కార్యక్రమాల నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఉంటే చిట్వేలి మండలంలో మాత్రం ఇది విరుద్ధంగా కనబడుతుంది. ముఖ్యంగా స్వచ్ఛ ఆంధ్రపై చిట్వేలి మండలంలో పర్యవేక్షించవలసిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వల్ల ఆ పథకం సరైన రీతిలో అమలు కావడం లేదు. ముఖ్యంగా చిట్వేలికి కూత వేటు దూరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అంబేద్కర్ సర్కిల్ పరిసరాలు అపరిశుభ్రతకు నిలయాలుగా ఉన్నాయి. జూన్ 21న ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం సందర్భంగా చిట్వేలి మండలంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతారా, లేదా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలోనూ విద్యా సంస్థలలో యోగాను ఒక ముఖ్యమైన అంశంగా విద్యార్థులకు తెలియజేస్తూ బాల్య దశలోనే అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. కేవలం యోగా డే రోజు మాత్రమే కార్యక్రమాలు చేపట్టి మిగతాకాలంలో వాటిని వదిలేస్తే ఫలితాలు ఆశించినంతగా ఉండవు అని మేధావులు తెలియజేస్తున్నారు.


## సీడ్ బాల్స్ తయారీలో నిమగ్నమైన ఫారెస్ట్ సిబ్బంది





చిట్వేలి జూన్ 19 మనంన్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని చిట్వేలీ ఫారెస్ట్ శాఖ వారు ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పర్యావరణాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో సీడ్‌బాల్స్ తయారీలో నిమగ్నమయ్యారు. రాబోవు వర్షాకాలంలో ఎలాగైనా సరే భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి సీట్ బాల్స్ అడవిలో విసిరి వేసే అవకాశం ఉంది అటవీ శాఖ ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వాటిని అడవిలో వదిలే విధంగా అవసరమైతే డ్రోన్స్ ను ఉపయోగించి సీట్ బాల్స్ ను అడవిలో వెదజల్లే కార్యక్రమం ఉంటుందని విశ్వసనీయ సమాచారం. ప్రతి ఒక్కరూ కూడా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఆ దిశగా బాధ్యతగా ప్రజలు కూడా తమ వంతు పాత్రను పోషించాలి. రాజకీయ నాయకులు, అధికారులు కృషి చేసినంత మాత్రాన పర్యావరణం పరిరక్షించుకోలేము బాధ్యతగా ప్రజలు కూడా మెలగాలి ఆ దిశగా ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలి. ముఖ్యంగా అటవీ శాఖ పైన మండల వ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో అనుంపల్లిలో నర్సరీ లో వేలాది చెట్లు వారి పెంచడం, అవి పంపిణీకి సిద్ధంగా ఉండడం అలాగే సీడ్ బాల్స్ తయారీలో నిమగ్నం కావడం ఇలాంటి చర్యలు అటవీ శాఖ సిబ్బంది ముమ్మరంగా పని చేయడం వల్ల ప్రతి ఒక్కరూ సిబ్బందిని అభినందిస్తున్నారు.

# ఓటర్లకు ఇయ్యుమినేషన్ పత్రాలను పంపిణీ చేయడంలో అధికారులు బిజీబిజీ

### సర్ కార్యక్రమంలో బిజీ అయిన బిఎల్ఎలు, బిఎల్ఓలు, పార్టీల నాయకులు





రైల్వేకోడూరు, జూన్ 19, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలలో సర్ కార్యక్రమం లో భాగంగా ఇయ్యుమినేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేయడంలో నియోజకవర్గంలోని అన్ని పంచాయతీ లో బి ఎల్ ఏ లు మరియు అన్ని పార్టీ నాయకులు బిజీ బిజీగా పంపిణీ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పారదర్శకమైన మరియు సమగ్రమైన ఓటరు జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (సర్') కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఓటర్ల జాబితాను మెరుగుపరచడం, చనిపోయినవారి పేర్లను తొలగించడం, డబుల్ ఎంట్రీలను అవసరమైన సవరణలను చేయడం మరియు కొత్త అర్హులైన ఓటర్లను చేర్చడం, ఈ కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితా విశ్వసనీయతను పెంచడం మరియు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడం ఎన్నికల కమిషన్ యొక్క ప్రధానోద్దేశ్యం.24 ఏళ్ల తర్వాత అంటే 2002 సంవత్సరం తర్వాత చేపట్టే ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధ్రువీకరిస్తారు. ఇందులో భాగంగా అనంతరాజుంపేట గ్రామపంచాయతీలో 43 ,44, 45 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు బి ఎల్ ఎ, బి ఎల్ వో లు మరియు పార్టీల నాయకులు సంయుక్తంగా కలిసి ఇయ్యుమినేషన్ పత్రాలను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాసులు మరియు ఎంపీటీసీ బండారు మల్లికార్జున, మాజీ ఎంపిటిసి గ్రంధి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకులు సింగిరి రాజా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఓబులవారిపల్లి మండలం కొత్త మంగంపేట లో 154 ,155 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్ మహాశయులకు డి ఆర్ యు సి సి సభ్యులు, వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి సర్ కార్యక్రమంలో భాగంగా ఇయ్యుమినేషన్ పత్రాలను బిఎల్ఎ, బిఎల్ఓ లతో కలిసి అందజేయడం జరిగింది. రైల్వే కోడూరు పట్టణంలో కదా మూడు రోజుల నుండి మండల స్థాయి ఉన్నతాధికారులు,బి ఎల్ ఎ ,బి ఎల్ వో లు పార్టీల నాయకులతో కలిసి సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు పత్రాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు పోకల మణి మరియు వైసీపీ పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం సంరక్షణ



మైదుకూరు, జూన్ 19, మనం న్యూస్: కడప జిల్లా మైదుకూరు మండలంలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో దేవగుడి జమ్మలమడుగు మండలం వ్యవసాయ శాఖ వారి సహకారంతో పొలం సంరక్షణ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి కెవికె వారు అధిక ఎరువుల (రసాయనికంగా) వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు, భూమి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి పాటించవలసిన సుస్థిర వ్యవసాయ విథానులైటువంటి జీవ - ఎరువుల వాడకం పచ్చి రొట్టె ఎరువుల సాగు, వ్యవసాయ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్ష విధానం, ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించారు. డాక్టర్ ఎన్ శ్రీ విద్యా రాణి శాస్త్రవేత్త (విస్తరణ విభాగం), పకృతి వ్యవసాయ విధానాలను అలాగే పిఎండీఎస్(మాన్ సూన్ డ్రై సోయింగ్)గురించి తెలియజేశారు. డాక్టర్ టి విజయనిర్మల శాస్త్రవేత్త వర్షాకాలంలో పాడి పశువులలో వచ్చే గొంతువాపు మరియు జబ్బు వాపు గురించి, జీవాలల్లో వచ్చే చిటుక వ్యాధి గురించి తెలియజేసి టీకాలను వ్యాధి నివారణగా పాటించాలని, అదేవిధంగా అంతర పరాన జీవుల బెడద నుండి నెమ్ము కొరకు ఏలిక పాముల మందులను పశువులకు తాగించాలని తెలియజేశారు. తదుపరి శ్రీకాంత్ రెడ్డి మండల వ్యవసాయశాఖ అధికారి వరిపొలాలలో పాటించవలసిన ఎరువుల యాజమాన్యం మరియు వ్యవసాయ శాఖ స్కీముల గురించి తెలియపరిచారు. శ్రీ విజయ విహారి, డిడిఎం నాబార్డు వారు గ్రామీణ బ్యాంకులలో అమలయ్యే రుణాలు అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు, మరియు నాబార్డు ద్వారా వచ్చే స్కీముల, రకాల గురించి వివరించారు. పద్మజ అగ్రికల్చర్ ఆఫీసర్ జిల్లా వనరుల కేంద్రం వారు ఎరువుల కొరకు తమ పేరును యాప్ లో నమోదు చేసుకోవాలని అలాగే మట్టి పరీక్ష గురించి తెలియజేశారు. చెన్నకేశవులు బిటిఎం ఆత్మా వారు వరి మరియు శనగలు పాటించవలసిన పోషక యాజమాన్యం గురించి తెలిపారు. తదుపరి మట్టి పరీక్ష విధానం మరియు వ్యవసాయ పంటలపై ప్రచురణను మరియు నీమాస్త్రమును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమం వి ఏ ఏ, వీహెచ్ఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన





ఒంటిమిట్ట జూన్ 19 (మనం న్యూస్) ప్రభుత్వం నిర్దేశించిన అకడమీక్ క్యాలెండర్ ప్రకారము సిలబస్ సకాలంలో ఉపాధ్యాయులు పూర్తిచేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఆయన శుక్రవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లి, ప్రాథమిక పాఠశాలలు రాచ గుడిపల్లి మెయిన్, రాచగుడిపల్లి హరిజనవాడ, ఇబ్రహీంపేట, నరసన్న గారి పల్లి లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, సమరూప దుస్తులు పాఠశాలలకు పంపిణీ పై తనిఖీ చేశారు. పాఠశాల లోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్రా సామాగ్రీ అందాయా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమము కింద పాఠశాల అవసరాలకు అత్యవసర పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సహకారంతో చేపట్టాలని వారికి సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాచగుడిపల్లి లో పరిశీలించారు. వంటకాల రుచులను చూశారు. సమగ్ర శిక్ష కింద నరసన్న గారి పల్లి ప్రాథమిక పాఠశాలలో మంజూరై నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతతో నిర్మించాలని వారికి సూచించారు. బాల్య వివాహాలపై జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రాచపల్లి లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే సంబంధిత అధికారణలకు సమాచారాన్ని ఇవ్వాలని వారికి తెలియజేశారు.

## యువత ఆశల ప్రతిరూపం రాహుల్ గాంధీ



రాజంపేట మనం న్యూస్ జూన్ 19: లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర, భరత్ జోడో న్యాయ యాత్రల ద్వారా దేశ యువత సమస్యలను దగ్గరగా అర్థం చేసుకొన్నారు నిరుద్యోగం ,విద్య ,సామజిక న్యాయం ,అవకాశాల సమానత్వం వంటి అంశాలను నిరంతరం ప్రస్తావిస్తూ దేశ యావతకు ఆశకిరణం నిలుస్తున్నారని ఏపీసీసీ కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ అన్నారు. నేడు కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నాయకుడు కాబోయే దేశ భావి ప్రధాని రాహుల్ గాంధీ గారి 56వ జన్మదినం సందర్బంగా హత్యరాల కామాక్షి తేతేశ్వర స్వామి దేవస్థానం నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అత్తింజేరి శ్రీనాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల కోసం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం సామజిక న్యాయం మరియు సమానత్వం కోసం నిరంతరం పోరాడుతున్న మీ నాయకత్వం మరింత బలపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. ప్రజాస్వామ్యన్ని బలోపేతం చేయడం, యవతకు అవకాశాలు కల్పించడం, రైతులు కార్మికులు మహిళలు వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం మీరు చేస్తున్న కృషి మరింత ఫలించాలని మీకు ఆయురారోగ్యలు ఆనందం విజయాలు చేకూరాలని ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు అయిన పై ఎల్లప్పుడూ ఉండాలని త్వరలో భారత భావి ప్రధానమంత్రి అవ్వాలని ఆ పరమేశ్వరుడి వేడు కొన్నాం. ఈ కార్యక్రమంలో డీసీసీ నాయకులు శ్రీనివాసులు, బానుప్రకాష్, వెంకటేష్, సుబ్బయ్య ,ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.